క్లుప్తంగా

మహిళకు ఆర్థిక సాయం



శ్యామలమ్మకు సాయాన్ని అందజేస్తున్న సేవాసంస్థ ప్రతినిధులు

కవిటి: మండలంలోని నెలవంక గ్రామానికి చెందిన ఒంటరి మహిళ దుర్గాశి శ్యామలమ్మకు చెందిన 13 మేకలు అగ్ని ప్రమాదంలో ఇటీవల చనిపోయాయి. దీంతో ఆమె జీవనాధారం కోల్పోయి ఇబ్బందులు పడుతోంది. ఈ విషయాన్ని వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా తెలుసుకున్న ఎస్‌జీఎఫ్ సభ్యులు అండగా నిలిచారు. ఏడు వేల రూపాయలను సేకరించారు. ఈ మొత్తాన్ని శ్యామలమ్మకు ఆదివారం అందజేసి ఆదర్శంగా నిలిచారు. కార్యక్రమంలో పలువురు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహన



శ్రమదానం చేస్తున్న సంఘ సభ్యులు

ఇచ్ఛాపురం రూరల్: పరిసరాల పరిశుభ్రతతో పాటు ప్రతిఒక్కరూ వ్యక్తి గత పరిశుభ్రత పాటించడంతోనే ఆరోగ్యం సాధ్యమని స్వేచ్ఛ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ కూన విష్ణుమూర్తి అన్నారు. యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ సౌజన్యంతో ముచ్చింద్ర గ్రామంలో స్థానిక ప్రజలకు విద్య, ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రత, తాగునీరు ఆవశ్యకతపై ఆదివారం అవగాహన కల్పించారు. సంఘ సభ్యులతో కలసి గ్రామంలో శ్రమదానం చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు సాడి గురుమూర్తి, డాక్టర్ పూడి కిరణ్‌కుమార్, మండల ఇంజినీరింగ్ సహాయకులు డి.హరిశ్చంద్ర, ఎం.సాయికృష్ణ, ఎ.విశ్వనాథం, సీహెచ్ రవికుమార్, ఎస్.సంతోష్‌కుమార్, బి.మనోజ్‌కుమార్, ఎస్.ప్రవీణ్, జి.బలరాం, ఆర్.రాము, అంబటి కుమారి ఉన్నారు.

రిటైర్డు ఉపాధ్యాయుడు మృతికి సంతాపం



సాహుకారి కృష్ణమూర్తి (ఫైల్)

ఇచ్ఛాపురం రూరల్: ఇచ్ఛాపురం పట్టణంలో నివసిస్తున్న రిటైర్డు ఉపాధ్యాయుడు సాహుకారి కృష్ణమూర్తి మాస్టార్ గుండెపోటుతో ఆదివారం మధ్యాహ్నం మృతి చెందారు. మండలంలోని లొద్దపుట్టి పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా పని చేసి మూడేళ్ల క్రితం ఉద్యోగ విరమణ చేశారు. 1982లో కోటబొమ్మాళి సీబీఎం ఎయిడెడ్ స్కూల్లో ఉపాధ్యాయుడుగా ప్రస్తానం మొదలు పెట్టిన ఆయన 1983 నుంచి ఇచ్ఛాపురంలోనే ఉంటూ పలు గ్రామాల్లో ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహించారు. ఎం.తోటూరులో సొంతంగా సత్యసాయి పేరున పాఠశాలను నెలకొల్పి ఏటా 50 మంది పేద విద్యార్థులకు ఉచితంగా ఉన్నత చదువులు చదివిస్తూ వస్తున్నారు. సామాజిక కార్యక్రమాల్లో సైతం చురుగ్గా పాల్గొనేవారు. ఆదివారం మధ్యాహ్నం ఎం.తోటూరులోని పాఠశాల వద్దనే గుండెపోటుతో కుప్పకూలి ప్రాణాలు విడిచారు. కృష్ణమూర్తికి భార్య లక్ష్మి, కుమారుడు భానుతేజ ఉన్నారు. ఆయన మృతిపై జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, ఎంపీపీ బోర పుష్ప, సర్పంచ్ పిట్ట శశిరేఖ, వైఎస్సార్‌సీపీ నాయకులు పిట్ట మామయ్యరెడ్డి, చాట్ల తులసీదాసురెడ్డి సంతాపం తెలియజేశారు.

రమణమ్మ సేవలు శ్లాఘనీయం



రమణమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ పుష్ప తదితరులు

ఇచ్ఛాపురం రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలిగా దువ్వు రమణమ్మ పార్టీకి చేసిన సేవలు శ్లాఘనీయమని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు, మండల వైస్ ఎంపీపీ వివేకానందరెడ్డి తల్లి అయిన రమణమ్మ ఇటీవల మృతి చెందారు. ఆమె సంతాప సభను ఈదుపురంలో ఆదివారం నిర్వహించారు. రమణమ్మ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర యాదవ్, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, సర్పంచ్‌లు నర్తు వరప్రసాద్ యాదవ్, కారంగి త్రినాథ్‌రెడ్డి, సాడి గురుమూర్తి, బతకల పామయ్య, పటాన శ్రీనివాసరెడ్డి ఉన్నారు.

ఉపాధి వేతనాలు అందించండి

నందిగాం: ఉపాధి పనులు చేసిన తమకు వేతనాలు అందించాలని వేతనదారులు కోరారు. పనులు చేసి ఏడు వారాలు అవుతున్నా నేటి వరకు వేతనాలు అందంచలేదని వాపోతున్నారు. తక్షణం అధికారులు స్పందించి వేతనాలు అందేలా చూడాలని వారు కోరారు.



కాశీబుగ్గ: పూజలందుకుంటున్న స్వామివారు



టెక్కలి: పెద్దబ్రాహ్మణవీధిలో జగన్నాథస్వామికి ప్రత్యేక పూజలు చేసి ఉత్సవాలను ప్రారంభిస్తున్న గజపతిరాజుల వంశానికి చెందిన రాజా కమల్‌కుమార్‌దేవ్



సోంపేట: బారువలో జగన్నాథస్వామి రథయాత్రలో భక్తజనం

కదిలిన జగన్నాథ రథచక్రాలు

- అశేష భక్తజనం నడుమ రథయాత్ర ప్రారంభం
- టెక్కలిలో తొలి పూజలు చేసిన రాజ వంశీయులు



ఇచ్ఛాపురం: జగన్నాథస్వామి వారి నేత్రోత్సవంలో దేవతామూర్తులు



ఇచ్ఛాపురం: రథంపై పూజలు అందుకుంటున్న జగన్నాథుడు



ఇచ్ఛాపురం: రథయాత్రలో పాల్గొన్న భక్తులు

టెక్కలి: దేవదేవుడు జగన్నాథుని రథయాత్ర ఉత్సవాలు వైభవంగా ఆదివారం ప్రారంభమయ్యాయి. భక్తులు విశేష పూజల్లో పాల్గొన్నారు. టెక్కలి పెద్ద బ్రాహ్మణవీధిలోని గోపాల జగన్నాథస్వామి ఆలయం నుంచి అశేష భక్తుల నడుమ జగన్నాథ రథయాత్ర ముందుకు కదిలింది. గజపతిరాజుల వంశానికి చెందిన రాజా కమల్‌కుమార్‌దేవ్ మొదటగా స్వామి వారికి పూజలు చేసి ఉత్సవాలను ప్రారంభించారు. దేవదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సభ్యుల నేతృత్వంలో స్వామి వారి రథాన్ని తరలించే కార్యక్రమాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు చేరుకున్నారు. పండాల నేతృత్వంలో భక్తులంతా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. రథయాత్ర ఉత్సవాలతో పట్టణంలో సందడి వాతావరణం చోటు చేసుకుంది. ఈ నెల 15 వరకు ఈ ఉత్సవాలు జరగనున్నాయి.

కవిటి: కవిటి మేజర్ పంచాయతీలో జగన్నాథ స్వామి రథయాత్ర కనుల పండువగా ఆదివారం నిర్వహించారు. స్వామివారి రథాన్ని లాగడానికి భక్తులు పోటెత్తారు. పరిసర గ్రామాల భక్తులు రథయాత్రలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

సోంపేట: సోంపేట, బారువ మేజర్ పంచాయతీల్లో రథయాత్ర ఉత్సవాలను ఆలయ కమిటీలు, గ్రామస్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా మేళతాళాలు, పగటి వేషాలతో వీధులన్నీ కళకళలాడాయి. సోంపేట, బారువ పరిసర గ్రామాల భక్తులు స్వామివారి రథాన్ని లాగి ఆనంద డోలికల్లో మునిగితేలారు. స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

పలాసలో పోటెత్తిన భక్తజనం

కాశీబుగ్గ: పలాస రైల్వేస్టేషన్ ఆవరణలో ఆదివారం జరిగిన జగన్నాథ రథయాత్రకు భక్తులు పోటెత్తారు. రామాలయం ఆలయ ప్రాంగణం నుంచి రైల్వే క్రీడా మైదానం వరకు రథాన్ని లాగడానికి వేలాదిమంది భక్తులు పోటీ పడ్డారు. మహిళలు, పురుషులు, చిన్నారులు, పెద్దలు రథాన్ని తాకడానికి ఆసక్తి చూపారు. వీధులన్నీ జగన్నాథస్వామి నామస్వరంతో పులకించిపోయాయి. కాగా యాత్ర సందర్భంగా కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.

వజ్రపుకొత్తూరు: మండలంలోని అనంతగిరి గ్రామంలో జగన్నాథుని రథయాత్ర వైభవంగా ప్రారంభమైంది. యాత్రలో భక్తులు భారీగా పాల్గొన్నారు. కిక్కిరిసిన జనసందోహం మధ్య రథయాత్ర శోభాయమానంగా సాగింది.

వైభవంగా నేత్రోత్సవం

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం పట్టణంలోని జగన్నాథ స్వామి వారి నేత్రోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. స్థానికంగా ఉన్న స్వామివారి ఆలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గడిచిన 15 రోజులుగా చీకటి గదికి పరిమితం చేసిన స్వామివార్లకు సహజ సిద్ధమైన వర్ణాలు, చెట్ల నుంచి సేకరించిన పసర్లు, జిగుర్లు, పుష్పాలు, కొన్నిరకాలు పిండి పదార్థాలు, సుగంధ ద్రవ్యాలతో దేవతామూర్తు వద్ద నైవేద్యంగా ఉంచారు. అనంతరం స్వామివార్లను ఆలయంలోని గర్భగుడిలో ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులకు స్వామివారిని నేరుగా కాకుండా దర్పణం ద్వారా దర్శనం కల్పించారు. ఇదిలా ఉండగా ఆదివారం సాయంత్రం స్వామివారి రథయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవదాయ శాఖ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. రథంపై జగన్నాథుడు, సభద్ర, బలబద్రులను ఆశీనులు చేసిన అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు స్వామివార్లను దర్శించుకొని పూజలు చేశారు. సాయంత్రం స్వామి వారి రథయాత్రలో భాగంగా స్వామివారు ఆశీనులైన రథాన్ని సుధామయ మందిరం నుంచి గుడించా మందిరం వరకు మేళతాళాలు, విద్యుత్ కాంతుల మధ్య దేదీప్యమానంగా భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా భక్తులు రథాన్ని లాగుతూ తీసుకెళ్లారు.

ఇచ్ఛాపురం రూరల్: జగనాథ రథయాత్రను లొద్దపుట్టి, కీర్తిపురం, కొళిగాం, బిర్లంగి, కేదారిపురం గ్రామాల్లో వైభవంగా నిర్వహించారు. స్వామి వారి రథ చక్రాలు లాగేందుకు భక్తులు పోటీ పడ్డారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.


కంచిలి: జగన్నాథ రథయాత్ర ఉత్సవాలు మండలంలో ఆదివారం వైభవోపేతంగా జరిగాయి. మండల కేంద్రం కంచిలిలోని మఠం కంచిలి గ్రామంలో గల జగన్నాథ స్వామి ఆలయంలో, జలంత్రకోటలో, కొల్లూరులోని జగన్నాథ స్వామి ఆలయాల నిర్వాహకుల ఆధ్వర్యంలో పూజలు జరిగాయి. సాయంత్రం నిర్వహించిన రథయాత్రలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. రథాన్ని ఆలయం నుంచి గుడించా మందిరం వరకు ఊరేగింపుగా తీసుకెళ్లారు.



సోంపేటలో పూజలందుకుంటున్న స్వామివారు



కాశీబుగ్గ: రథయాత్రలో భక్తజన సందోహం



ఇచ్ఛాపురం: వైభవంగా సాగిన జగన్నాథ రథయాత్ర



ఇచ్ఛాపురం రూరల్: కీర్తిపురంలో జగన్నాథుని రథయాత్ర ఊరేగింపు



టెక్కలి: ఉత్సవాల నిర్వాహణపై అధికారులు, కమిటీ సభ్యులతో మాట్లాడుతున్న రాజా కమల్‌కుమార్‌దేవ్



సోంపేటలో కోలాట ప్రదర్శన



టెక్కలి రథయాత్రలో భక్తజనం



కంచిలి: మఠం కంచిలిలో జగన్నాథ రథయాత్రలో జనసందోహం



ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టిలో రథయాత్రకు హాజరైన భక్తులు



ఇచ్ఛాపురం రూరల్: కీర్తిపురంలో స్వామిని దర్శించుకుంటున్న భక్తులు



వజ్రపుకొత్తూరు: అనంతగిలో రథయాత్ర జరుగుతున్న దృశ్యం



వజ్రపుకొత్తూరు: రథయాత్రను తిలకిస్తున్న జనం

సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

సోంపేట: మామిడిపల్లి గ్రామంలోని ప్రధాన సమస్యలు పరిష్కరించాలని గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు కోరారు. ఈ మేరకు ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బి.అశోక్‌ను ఆదివారం ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. సమస్యలు పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో తిమ్మల వీరాస్వామి, దున్న వీరాస్వామి తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే అశోక్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రామారావు సేవలు వెలకట్టలేనివి

నందిగాం: మండలంలోని లట్టిగాం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈఓ ఆసవన్న రామారావు సేవలు వెలకట్టలేనివని పలువురు వక్తలు అన్నారు. ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన రామారావు దంపతులను పీఏసీఎస్ వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉద్యోగులు, నాయకులు సత్కరించారు. సొసైటీ పరిధిలో రైతులకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కురమాన బాలకృష్ణరావు, డీసీసీబీ డీజీఎం బి.రమేష్, టెక్కలి, హిరమండలం బీఎంలు దినమణి, శివప్రసాద్, దామోదర్, పర్సన్ ఇన్‌చార్జి దుర్గాప్రసాద్, కాపుతెంబూరు సర్పంచ్ పోలాకి మోహనరావు, పోలాకి చిరంజీవులు, టీడీపీనాయకులు పోలాకి చంద్రశేఖర్, కొల్లి హరిబాబు, కవిటి ధర్మారావు, పీఏసీఎస్ అసోసియేషన్ కార్యదర్శి రామారావు, రవి, కోటేశ్వరరావు, అప్పన్న ఉన్నారు.



రామారావు దంపతులకు సన్మానం చేస్తున్న ఉద్యోగులు, నాయకులు

విద్యార్థినికి నగదు ప్రోత్సాహకం అందజేత

టెక్కలి: టెక్కలి పట్టణానికి చెందిన పట్టుశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థిని హెచ్చిన షర్మిల కు రూ.10 వేలు ప్రోత్సాహకాన్ని అందజేశారు. సంఘ అధ్యక్షుడు మలిపెద్ది మధుసూదనరావు ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతిలో పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన షర్మిలకు ప్రోత్సాహకంగా పది వేల రూపాయలు అందించి అభినందించారు అలాగే సంఘానికి చెందిన వడగ భాస్కరరావువు, దుంపా సాంబమూర్తి తదితరులు ఇటీవల ఉద్యోగ విరమణ చేయడంతో వారిని సత్కరించారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి దుంపా శ్రీనివాసరావు, కోశాధికారి కొండేటి అచ్యుతరావు, సభ్యులు బుడ్డు నందికేష్, డి.సాంబశివరావు, పి.సింహాచలం, ఎ.పార్వతీశం, ఎ.రవి, డి.మురళీమోహన్, ఎ.మల్లికొండ, బి.శ్యామ్‌సుందర్ పాల్గొన్నారు.



షర్మిలకు సాయాన్ని అందజేస్తున్న సంఘ ప్రతినిధులు

ఉపాధ్యాయ ఉద్యమ నేతకు ఘనంగా నివాళి



ఓంకార్ మాస్టార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

పలాస: ఉపాధ్యాయ ఉద్యమ నాయకుడు, ఉద్దానం ప్రాంతంలోని వివిధ సమస్యలపై అలుపెరగని పోరాటం చేసిన బత్తిన ఓంకార్ మాస్టారుకు వివిధ విప్లవ, వామపక్ష ప్రజాసంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. మాకన్నపల్లి గ్రామానికి చెందిన ఓంకార్ ఇటీవల గుండెపోటులో మృతి చెందారు. ఆయన సంతాప సభను ఏపీ జీడి రైతు సంఘం జిల్లా కన్వీనరు తెప్పల అజయ్‌కుమార్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనరు అజయశర్మ, రిటైర్డు జీఎస్టీ అసిస్టెంటు కమిషన్ జుత్తు తాతారావు, ప్రముఖ వైద్యులు తెప్పల ఆనంద్ తదితరులు మాట్లాడుతూ.. ఓంకార్ మాస్టార్ సాన్నిహిత్యాన్ని, చేసిన ఉద్యమాలను వివరించారు. పేదరికంలో జన్మించిన ఆయన అంచెలంచెలుగా పట్టుదలతో ఆంధ్రా యూనివర్సిటీ వరకు చదువుకొని ఉపాధ్యాయ వృత్తిని చేపట్టారన్నారు. ఉద్దానం ప్రాంతంలోనే ఎక్కువ కాలం పనిచేసి ఈ ప్రాంత సమస్యలపై పోరాడిన ధీశాలని గుర్తు చేశారు. సభలో ఓంకార్ సేవలను కొనియాడుతూ పలువురు కవులు, కళాకారులు నిశితాసి, కుత్తుం వినోద్, హేమసుధన్ , ముసలయ్య, నెయ్యిల చంద్రయ్య, కరుణాకర్ తదితరులు పాటలు పాడి వినిపించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పాతిన కృష్ణమూర్తి, జుత్తు సింహాచలం, ఎల్.వి.చలం, లండ బాబూరావు, ఎన్.గణపతి, దుమ్ము శంకరరావు, గేదెల నీలకంఠం, కుత్తుం ప్రకాశరావు, బొమ్మాళి శివ, జి.లోకేశ్వరరావు, కోనారి మోహనరావు, పోతనపల్లి గీతమ్మ, కోరాడ లింగమూర్తి, సూర్యోదయ యువజన సంఘం అధ్యక్షుడు దిలీప్ కుమార్, కార్యవర్గ సభ్యుడు అశోక్ పాల్గొన్నారు.

నేడు ఇచ్ఛాపురంలో వైఎస్సార్ జయంతి వేడుకలు

ఇచ్ఛాపురం రూరల్: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా సోమవారం ఇచ్ఛాపురంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల సమన్వయకర్త పాతిర్ల రాజశేఖరరెడ్డి ఆదివారం తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకు లొద్దపుట్టి ప్రజా సంకల్ప విజయ స్థూపం వద్ద, అనంతరం ఇచ్ఛాపురం పట్టణంలోని టూరిజం పార్క్ ఎదురుగా ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద, స్థానిక బస్టాండ్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ నర్తు రామారావు, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ ముఖ్యఅతిథులుగా పాల్గొంటున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులు, వైఎస్సార్ అభిమానులు హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

గుణుపల్లిలో పారిశుద్ధ్య పనులు

వజ్రపుకొత్తూరు రూరల్: గుణుపల్లిలో గ్రామంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు రెండు రోజులుగా జరుగుతున్నాయి. పలు కూడళ్లు, రోడ్లు, సముద్ర తీరం రోడ్లు, ప్రభుత్వ భవనాల పరిసర ప్రాంతాలలో ఉన్న చెత్త చెదారంతో పాటు పిచ్చి మొక్కలను యంత్రాల సాయంతో తొలిగించారు. మంచినీటి బోర్లు, వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ జల్లారు. పాడైన విద్యుత్ దీపాలను తొలిగించి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారు. పనులను స్థానిక సర్పంచ్ తిర్రి కామేశ్వరి, ఎంపీటీసీ తిర్రి గుణ, వైఎస్సార్‌సీపీ నాయకులు తిర్రి లక్ష్మీనారాయణ, రాజారావు, కొడ నిరంజన్, సచివాలయ సిబ్బంది పరిశీలించారు.